ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం

మధిర, జూన్ 18 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న టీజీఆర్టీసీ నూతన బస్‌స్టేషన్ భవన నిర్మాణానికి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం మధిర బస్‌డిపోకు నూతనంగా కేటాయించిన 10 ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించారు. బోనకల్లు మండలం జానకీపురం సబ్‌స్టేషన్‌లో ఆర్‌టీఎఫ్‌ఎంఎస్, ఎఫ్‌పీఐ వ్యవస్థలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రయాణికుల అవసరాల మేరకు బస్సుల డిమాండ్ పెరిగాయని, కొత్త బస్సులు కొంటున్నామని, నూతన నియామకాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళ సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్‌దత్, ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ ఈడీ పగిడిమర్రి చోలోమాన్, ఖమ్మం ఆర్‌ఎం అజ్మీరా సరిరాం పాల్గొన్నారు.

మధిరలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

గురుకులాలను పకడ్బందీగా నిర్వహించాలి: భట్టి

మామిళ్లగూడెం, జూన్ 18: ప్రభుత్వ నిబంధనల మేరకు గురుకులాలను పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలుతీరు, గురుకులాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలని సూచించారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గురుకులాలకు మంజూరైన పూర్తి సీట్లను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గిడ్డంగులు, హస్తకళల అభివృద్ధి సంస్థల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లు అనుదీప్, జితేష్, ఖమ్మం ఎస్పీ సునీల్‌దత్, మేయర్ నీరజ, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఖమ్మం నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి కలిసి విద్యుత్ అంబులెన్స్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులకు హెల్త్ క్యాంపును ప్రారంభించారు.

విద్యుత్ ఉద్యోగులకు మెగా హెల్త్ క్యాంపు

ఖమ్మం సిటీ, జూన్ 18: ఖమ్మం నగరంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యుత్ ఉద్యోగులకు జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి పర్యవేక్షించారు. వైద్య శిబిరంలో మొత్తం 405 మందికి అవుట్ పేషెంట్ సేవలు, 295 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపించి ఇతర సేవలు అందించారు. 517 మంది నుంచి శాంపిల్స్ సేకరించి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపించారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చందునాయక్, డాక్టర్ సైదులు, వైద్యాధికారులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ చందన, పలువురు స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

ఖమ్మం ఎన్‌సీసీ బెటాలియన్‌ను సందర్శించిన డీడీ

ఖమ్మం సిటీ/ ఖమ్మం అర్బన్, జూన్ 18: తెలంగాణ, ఏపీ ఎన్‌సీసీ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కొమోడోర్ నర్సింగ్ సైలానీ ఖమ్మంలోని తెలంగాణ 11వ బెటాలియన్ ఎన్‌సీసీని బుధవారం సందర్శించారు. ఆయనతోపాటు వరంగల్ గ్రూప్ కమాండర్, వీర్‌చక్ర అవార్డు గ్రహీత కర్నల్ సచిన్ నింబాల్కర్, తెలంగాణ, ఏపీ డైరెక్టరేట్‌లోని ఏడీ పర్సనల్ కర్నల్ సంజీవ్‌కుమార్ ఉన్నారు. వీరికి స్థానిక కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌కే భద్ర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఎన్‌సీసీ క్యాడెట్స్ అందించిన డార్డ్ ఆఫ్ ఆనర్‌ను పరిశీలించి ఏఎన్‌వోలు, సీటీవోలు, క్యాడెట్స్, పీఐ స్టాఫ్, సివిల్ సిబ్బందితో చర్చించారు. అనంతరం నగరంలోని హార్వెస్ట్ స్కూల్‌కు వెళ్లి అక్కడి ఎన్‌సీసీ ట్రూప్‌ను పరిశీలించారు. డైరెక్టరేట్ ఫైరింగ్ టీమ్‌కు ఎంపికైన కేఎండీసీ కళాశాలకు చెందిన క్యాడెట్ గుగులోత్ విశాల్‌ను అభినందించారు. క్యాడెట్స్ శిక్షణ ప్రమాణాలను మరింత మెరుగపరుచుకోవాలని ఆకాంక్షించారు. గ్రూప్ కమాండర్ నింబాల్‌కర్, కర్నల్ సంజయ్‌కుమార్ భద్ర, కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఎన్‌సీసీ బృందంతో డీడీజీ సైలానీ

అంబేద్కర్ అభయహస్తాన్ని అమలు చేయాలి

ఖమ్మం సిటీ, జూన్ 18: అంబేద్కర్ అభయహస్తాన్ని అమలు చేయాలపి దళిత, గిరిజన, ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో 12 అంశాలతో కూడిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందని విమర్శించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. పదిహేడు నెలలు దాటినా వాటి గురించి పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. నాయకులు బొంకూరి సురేందర్ సన్ని, నర్సింగ్‌రావ్, పాలకుర్తి కృష్ణ, కొమరబత్తిని రాజేష్, మొగిలి నాగేశ్వరరావు, వసంత సీతారాములు పాల్గొన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

సర్కార్ ఎరువుల కేంద్రం ఎక్కడ?

- సీజన్ వచ్చిన ప్రతిసారి దాటివేత ధోరణి
- నష్టపోతున్న ఖమ్మంరూరల్ మండల రైతులు

ఖమ్మం రూరల్, జూన్ 18 : ఖమ్మంరూరల్ మండలంలోని రైతులు సర్కారు ఎరువుల కేంద్రం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఏకైక సొసైటీగా ఉన్న ఏదులాపురం సొసైటీ నిర్వాహకులు ఎరువుల విక్రయాలు మానేయడంతో రైతులు ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. సీజన్ వచ్చిన ప్రతిసారి అదిగో ఎరువుల గోడౌన్, ఇదిగో ఎరువుల గోడౌన్ అంటూ హడావుడి చేస్తున్నారే తప్ప ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చిన పాపానపోలేదు. ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం, ఏదులాపురం సొసైటీతోపాటు తల్లంపాడులో మరో ఆగ్రోస్ ఉన్నాయి. కొద్ది సంవత్సరాలు తల్లంపాడులో ఉన్న ఆగ్రోస్ కేంద్రం ద్వార రెండు, మూడు గ్రామాల రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. మిగిలిన 28 గ్రామాల రైతులు మాత్రం ప్రైవేట్ ఎరువుల డీలర్ల వద్దనే ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. సీజన్‌లో ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ సీజన్‌లోనైనా ప్రభుత్వం సొసైటీల ద్వార ఎరువులను విక్రయించాలని ఖమ్మంరూర మండల రైతులు వేడుకుంటున్నారు.

ఏదులాపురం సొసైటీ కార్యాలయం

గంజాయి విక్రయదారుల అరెస్టు

ఖమ్మం రూరల్, జూన్ 18 : గంజాయి విక్రయదారులను అరెస్టు చేసిన ఘటన బుదవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగి వద్ద చోటుచేసుకుంది. ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న గంజాయి ముఠా సభ్యులను బుదవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. సీఐ ఎస్.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. కరుణగిరి వద్దగల టీఎన్‌జీవోస్ కాలనీకి చెందిన రవితేజ, పాకబండ బజార్‌కు చెందిన షేక్ జిలాన్‌సైఫ్, సంభానీనగర్‌కు చెందిన షేక్ మహ్మద్ పాషా, తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన గోపి, శ్రీకాంత్, సందీప్ అనే అరుగురు వ్యక్తులు కలిసి రెండు ద్విచక్ర వాహనాల మీద ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో గంజాయిని కొని తీసుకొచ్చి కరుణగిరి బైపాస్ రోడ్డు ప్రాంతంలో పలువురికి విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వారిని పట్టుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు. నిందితులను రిమాండ్ చేసి నాలుగు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. సందీప్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీహరి రావు, సిబ్బంది కరీం, బాలు, సుధీర్, వెంకటేష్, హనుమంతరావు, విజయ్, హరీష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

బోనకల్లు, జూన్ 18 : ఖమ్మం టు బోనకల్లు వయా ప్రొద్దుటూరు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ బత్తినేని రాములుకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ బోనకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుకుంటున్నారని, బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నరేష్, హరీష్, సాయికుమార్, సుశాంత్, శ్రీను, నాగరాజు, కృష్ణ, మల్లిక పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నిత్యావసర సరుకుల వితరణ

ఖమ్మం రూరల్, జూన్ 18 : సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరించే ఖమ్మంరూరల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మరోమారు తన ఔదార్యాన్ని చాటుకున్నారు. బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్‌లో ఉన్న మెఫీ మానసిక దివ్యాంగుల కేంద్రం పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. రూ.10 వేల విలువ కలిగిన బియ్యం, నూనె ప్యాకెట్లు, సబ్బులు తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ప్రసాద్ స్నేహితులు పాల్గొన్నారు.

సరుకులు వితరణ చేస్తున్న ఆర్ఐ ప్రసాద్

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

బోనకల్లు, జూన్ 18 : మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవో రురావత్ రమాదేవి బుధవారం సూపర్‌చెక్‌ను చేశారు. వారికి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కందుల పాపారావు, గ్రామ పంచాయతీ సెక్రటరీ మల్లవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో

'20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ సదస్సు'

ఖమ్మం అర్బన్, జూన్ 18: అభ్యుదయ కవి దాశరథి, వెయ్యేళ్ల తెలుగు సాహిత్య చారిత్రక పరిశోధక కవి ఆరుద్ర శత జయంతి వేడుకల సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం బాధ్యులు ఈ నెల 20, 21 తేదీల్లో ఖమ్మం నగరంలో జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు రెండు రాష్ట్రాల నుంచి సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు, కవులు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు హాజరుకానున్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి, తెలంగాణ కళాశాల విద్య రూస్తా తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో రెండు రోజులపాటు ఈ జాతీయ సదస్సు నిర్వహించనున్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చిన్నారుల కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎంఈవో

తల్లాడ, జూన్ 18 : మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో గత మే నెలలో గ్యాస్ ప్రమాదంలో మిట్టపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న గుత్తికొండ వరుణ్, తరుణ్ అనే కవలపిల్లలు మృతిచెందిన విషయం విదితమే. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సేకరించిన రూ.61 వేలను బుధవారం చిన్నారుల తల్లిదండ్రులకు ఎంఈవో నెమ్మకంటి దామోదరప్రసాద్ చేతుల మీదుగా అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆ డబ్బుల్లో నుంచి రూ.11 వేలను తిరిగి పాఠశాలకు అందించారు. ఆ డబ్బులతో మిట్టపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులు, ప్యాడ్‌లు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు కొనుగోలు చేసి మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాయల నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళిత మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య

కారేపల్లి(కామేపల్లి), జూన్ 18 : కామేపల్లి మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఖమ్మంజిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్యమాదిగ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, మహిళలను బుధవారం ఎమ్మార్పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యంగా దళితులపై దాడులు చేయటం సరైన విధానం కాదన్నారు. మరోసారి దళితులపై దాడి చేయాలంటే భయపడే విధంగా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కామేపల్లి మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మామిడాల మోహన్‌రావు, ఆదూరి ప్రసాద్, సింగరేణి మండలం నాయకులు ఆదెర్ల రాములు, ఉపేందర్, అంజయ్య, నాగేంద్రబాబు, శ్రీనివాస్, పాలె మధు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న ఎంపీడీవో చిన్ననాగేశ్వరరావు

సత్తుపల్లి, జూన్ 18 : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎంపీడీవో చిన్ననాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో సత్తుపల్లి ఏపీఎం సత్యవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీతోపాటు, వేంసూరు, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల డ్వాక్రా సంఘాలు, మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. మహిళలు అవకాశాలు అంది పుచ్చుకొని సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. ఆలీవ్ మహిళా శక్తి నైపుణ్యశిక్షణ సాధన సమితి సంస్థ చైర్మన్ సునీత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, ఆలీవ్ మహిళా శక్తి నైపుణ్య శిక్షణ సాధన సంస్థ చైర్మన్ శోభారాణి, ఐకేపీ సిబ్బంది నరేష్, ప్రసాద్, సుధాకర్, గ్రామదీపికలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

పెనుబల్లి, జూన్ 18 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ రాజశేఖర్ అన్నారు. గత ఏడాది విద్యార్థులు లేక మూతపడిన రామచంద్రరావుబంజర పాఠశాలను బుధవారం పునఃప్రారంభించారు. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 10మంది విద్యార్థులను పాఠశాలకు పంపించేందుకు తల్లిదండ్రులు అంగీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో డీ.అన్నపూర్ణ, ఎంఈవో ఎస్.సత్యనారాయణ, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్**-2 వారు ఇచ్చిన బోగస్టా ప్రకారం యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రేషన్ తనఖా యేయుటకొని **బానోతు పద్మ** W/o: **రవి, వయస్సు** : 34సం॥లు, **నివాసం** : ఇ.నెం. 4-61, అమ్మపాలెం గ్రామము, కొణిజర్ల మండలము, ఖమ్మం గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5 రోజు**లలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో చేరిన ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్, రాజ్యతండ గ్రామ పంచాయితీలో చేరిన అమ్మపాలెం గ్రామ రెవెన్యూ రికార్డుకు చెందిన రాజ్యతండ గ్రామములో గల గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణము. చ॥గ॥ 236.44లు దీనికి సరియగు చ॥మీ॥ 197.68లు అందుగల ఇ.నెం. 1-50, Assessment No. 50 గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 294.0లు మరియు ఏ.సి.సి. బిల్డింగ్ మరియు లెట్రిన్ బాత్ రూమ్ యొక్క నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 167.0లు, అట్టి గృహము యొక్క వయస్సు 10 సం॥లు వారిక అద్దె రూ.6000/-లు విద్యుత్ సర్వీసు మీటరు, గ్రామ పంచాయితీ వారి నీటి పంపు యుక్తముగా **దాఖలుమెంట్ నెం.2741/2024.** గల స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు - అ.28'.0''లు, **పడమర:** బానోత్ భరత్ కుమార్ గారి గృహము - అ.28'.0''లు, **ఉత్తరం** : దారి మరియు బానోత్ వెంకటేశ్వర్లు గారి గృహము - అ.76'.0''లు, **దక్షిణం** : బానోత్ వెంకన్న గారి గృహము - అ.76'.0''లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

యోగా శిక్షణ

సత్తుపల్లి, జూన్ 18 : పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం జిల్లా మైనార్టీ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి, సత్తుపల్లి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో యోగా శిక్షకులు రామకృష్ణ విద్యార్థులకు యోగాకు సంబంధించిన అభ్యాసాలు చేయించారు. అనంతరం హోమియో వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో హోమియో మెడికల్ ఆఫీసర్ మట్టా నీలిమ, ఎఫ్ఎన్‌వో గౌతమి, కళాశాల కోఆర్డినేటర్ మమత, స్కూల్ కోఆర్డినేటర్ శేషగిరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ప్రజల పక్షాన సీపీఎం నిరంతర పోరాటం'

పెనుబల్లి, జూన్ 18 : సీపీఎం పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. బుధవారం బ్రహ్మోల కుంట గ్రామం పోడు సాగుదారులతో ఆయన మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. పోడు రైతులకు తక్షణమే బ్యాంకు రుణాలు ఇవ్వాలని, సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిరంజీవి, మంగమ్మ, పాపాయమ్మ, భారతి, రోషమ్మ, పుల్లమ్మ, గణపతి, కృష్ణ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

పెనుబల్లి, జూన్ 18 : మండలంలోని అడవిమల్లెల అంగన్‌వాడీ- 1, 2 సెంటర్లలో బుధవారం అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు, యూనిఫాం పంపిణీ చేశారు. పిల్లలతో, తల్లులతో ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో రైతు సదస్సులు

ఎర్రుపాలెం, జూన్ 18 : రైతు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, తహసీల్దార్ ఎం.ఉషాశారద అన్నారు. బుధవారం బనిగండ్లపాడు, పెగళ్లపాడు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆర్ఐలు ఎస్.రవి కుమార్, బీ.రాజశేఖర్, ఏఎస్‌వో జాన్‌దుర్గా సాహేబ్, యూడీసీ శిరీష పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

ఎర్రుపాలెం, జూన్ 18 : హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలోని స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కోసం బుధవారం మండలస్థాయిలో సెలెక్షన్స్ నిర్వహించారు. నాల్గోతరగతి చదువుతున్న 18 మంది బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయికి మనోజ్‌కుమార్, నౌరీన్, షణ్ముక, కావేరి ఎంపికైనట్లు ఎంఈవో మురళీమోహన్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు జములయ్య, సాంబశివారెడ్డి, గోపిరెడ్డి, వేణు పాల్గొన్నారు.

మహిళకు కుట్టుమిషన్ వితరణ

వైరాటౌన్, జూన్ 18 : వైరా మండలంలోని తాటిపూడి గ్రామానికి చెందిన కాంపెల్లి శిరీషకు కుట్టుమిషన్‌ను బుధవారం వితరణగా అందించారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు-సరిత దంపతులు సాయం అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్యామ్‌బాబు, ప్రభాకర్‌రావు, రమేష్, బుచ్చిరామారావు పాల్గొన్నారు.

అందరికీ విద్యనందించాలి

వైరాటౌన్, జూన్ 18 : విద్యను పొందే హక్కు ప్రత